తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
సోమవారం
10 నవంబర్ 2025
పేజీలు : 10

# ఇక్కడ అన్ని పశువులు దొరుకును..





**పశువుల క్రయవిక్రయాలకు ప్రసిద్ధి కావేరమ్మపేట సంత**

**కూరగాయలు, నిత్యవసరాలకు ప్రత్యేకం**

**శనివారం వారాంతపు సంతతో జీవనోపాధి**

**జడ్చర్ల, నవంబర్ 9 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గ పరిధిలో పశువుల సంత అంటే మొదటగా గుర్తు వచ్చేది కావేరమ్మపేటలో ప్రతి శనివారం జరిగే సంత. మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో గత కొన్ని ఎండ్లుగా కొనసాగుతున్న పశువుల సంతలో ప్రజలకు ఉపయోగకరంగా నూతనంగా గొర్రెలు, మేకల సంతను గత సెప్టెంబర్ 20న ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. ప్రారంభం నాటి నుంచి గొర్రెలు, మేకల సంత ప్రతి శనివారం ఘనంగా కొనసాగుతోంది.

**శనివారం వారాంతపు సంత :** సంతలో ప్రధానంగా ఆవులు, ఎద్దులు, బర్రెలు, గొర్రెలు, మేకలు, నాటు కోళ్ళు, చేపలు అందుబాటులో దొరుకుతాయి. ఈ సంతకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా ఇతర జిల్లాల నుంచి సైతం ప్రజలు పెద్ద ఎత్తున వస్తుంటారు. క్రయ విక్రయ దారులతో సంత జరిగే ప్రాంతం వారాంతంలో చిన్నపాటి జాతరను తలపిస్తుంది. మహబూబ్ నగర్ జిల్లాలో కావేరమ్మపేట వారాంతపు సంతకు రోజురోజు ఆదరణ పెరుగుతోంది.

**కూరగాయలు, నిత్యవసరాలకు ప్రత్యేకం :**నియోజకవర్గంతో పాటు, ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా నుంచి వ్యాపారులు కూరగాయలు, పండ్లు, బట్టలు, వ్యవసాయ పనిముట్లు, వంటకు ఉపయోగించే సామాగ్రితో పాటు అన్ని రకాల గృహ అవసరాలైన సామాగ్రి తెచ్చి విక్రయిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. ముఖ్యంగా రైతులకు, మత్స్యకారులకుఉపయోగపడే ప్రతి వస్తువులు లభించడం ఇక్కడ ప్రత్యేకత. సంతకు చుట్టుపక్కల గ్రామాల రైతులు తెచ్చిన కూరగా యలను తక్కువ ధరల్లో విక్రయిస్తుంటారు. ప్రతి శనివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల సంత జరుగుతుంది. కూరగాయల, చేపల, అన్ని రకాల గృహ మిగతా 3లో..

## అనుమతులు లేకుండా

# రోడ్డుపైనే రేకుల దుకాణాలు

**అనుమతులు లేని దుకాణాలకు విద్యుత్ మీటర్లకు నో అబ్జెక్షన్ సర్టిఫికెట్లు ఇస్తున్న పంచాయతీ కార్యదర్శి**

**గ్రామస్తులు ఫిర్యాదు చేసిన పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రయాణికులు**

**మెదక్, నవంబర్ 8 (జనం సాక్షి):** జిల్లాలోని కొల్చారం మండల అధికారుల తీరు సక్రమంగా లేదు.. పారిశుధ్యం, తాగు నీటి వసతి, నిర్మాణాల విషయంలో నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది... ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేక మండల స్థాయి అధికారులు ఇస్టారాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ఎనగండ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని మెదక్- సంగారెడ్డి ప్రధాన రహదారిపై జరిగే దుంపలకుంట వారంతపు సంతలో దుంపలకుంట నుండి కౌడిపల్లి వెళ్లే మార్గంలో రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన రేకుల షెడ్డుతో వారాంతపు సంతకు వచ్చే కూరగాయల విక్రయదారులు, ఈ మార్గంలో కౌడిపల్లి వైపు వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని ఎనగండ్ల గ్రామపంచాయతీ పరిధిలోని దుబ్బుల కుంట చౌరస్తాలో దుంపలకుంట నుండి కౌడిపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై దుంపలకుంట నుండి ఎనగండ్ల వెళ్లేదారిలో, మెదక్ సంగారెడ్డి ప్రధాన రహదారి పై మూడు మార్గాలలో అనుమతులు లేకుండా రోడ్లపైనే రేకుల తో దుకాణాలను ఏర్పాటు చేశారు. దీంతో ఈ రెండు దీంతో ఈ మూడు మార్గాలలో రోడ్లు కూచించుకు పోయాయి. ప్రతి మంగళవారం జరిగే సంతకు కొల్చారం, కౌడిపల్లి, చిలిపిచెడ్, అందోల్ తదితర మండలాల నుండి వందల సంఖ్యలో ప్రజలు వస్తారు. దీనితో దుంపకుంట నుండి కౌడిపల్లి వెళ్లే ప్రయాణికులు సంతను దాటి వెళ్లాలంటేసుమారు అరగంట సమయం పడుతుంది. దీంతో సంతకు వచ్చే వ్యాపారులు



ప్రజలు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి తైబజార్ వసూలు పై ఉన్న శ్రద్ధ మార్కెట్లో వసతులు కల్పించడంపై లేదని వ్యాపారస్థులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై అడ్డంగా ఏర్పాటు చేసుకున్న దుకాణాలను తొలగించాల్సిన పంచాయతీ కార్యదర్శి డబ్బులకు అమ్ముడుపోయి ఆ దుకాణాలకు విద్యుత్ మీటర్ల ఏర్పాటుకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్లు సైతం ఇస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపించారు. ఎనగండ్ల గ్రామపంచాయతీ పరిధిలో దుంపలకుంట చౌరస్తాలో ప్రభుత్వా సెండ్ భూముల్లో ఎలాంటి నాలా కన్వర్షన్ లేకుండా ఇండ్లు, వ్యాపార సంస్థల నిర్మాణానికి అనుమతులు ఇవ్వడంతో పాటు రోడ్డుపై సైతం దుకాణాలు ఏర్పాటు చేసుకునేలా పంచాయతీ కార్యదర్శి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు అని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా





అధికారులు జోక్యం చేసుకుని రోడ్డుపై ఆక్రమణల తొలగించాలని ఎనగండ్ల పరిసర గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి సౌజన్య, మండల పంచాయతీ అధికారి కృష్ణవేణి లను వివరణ కోరడానికి ప్రయత్నించగా ఫోన్లో అందుబాటులోకి రాలేదు.

# అంబులెన్స్‌లో ప్రసవం



**మానవపాడు, నవంబర్ 9 (జనం సాక్షి) :** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గ పరిధిలోని.. మానవపాడు మండలం మధ్యాహ్నం పెద్ద పోతులపాడు గ్రామానికి చెందిన సలీమా అనే మహిళకు ఆకస్మికంగా పురిటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్ సేవలకు కాల్ చేయడం జరిగింది. సమాచారం అందుకున్న వెంటనే మానవ పాడు మండలం 108 అంబులెన్స్ సిబ్బంది తక్షణమే సంఘటన స్థలానికి చేరుకున్నారు.సలీమాను అంబులెన్స్‌లో ఎక్కించుకొని ప్రాథమిక చికిత్స అందిస్తుండగా, మార్గమధ్యం లోనే పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ కల్పన పర్యవేక్షణలో సురక్షితంగా పురుడు పోయించడం జరిగింది అన్నారు.సలీమా పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చారు. తల్లి, బిడ్డ ఇద్దరూ క్షేమంగా ఉన్నారు. అనంతరం డాక్టర్ సలహా మేరకు వారిని అల్లంపూర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు తల్లి, బిడ్డ ఇద్దరూ ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు.సలీమా కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్ సిబ్బంది చేసిన సమయోచిత సేవలను ప్రశంసించి అభినందించారు.

# అనుమానంతో భార్య హత్య



**అమీన్పూర్ నవంబర్ 9 (జనం సాక్షి)**

భార్య పై అనుమానంతో భర్త భార్యను హత్య చేసిన సంఘటన అమీన్పూర్ పట్టణంలో ఆదివారం చోటు చేసుకుంది. పట్టణంలోని కేఎస్ఆర్ కాలనీ లో భార్యాభర్తలు కృష్ణవేణి బ్రహ్మయ్య గత కొంతకాలంగా నివాసం ఉంటున్నారు. భార్య కృష్ణవేణి కోహిర్ డీసీసీబీ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్‌గా పని చేస్తుంది. గత కొంతకాలంగా బ్రహ్మయ్య భార్య కృష్ణవేణి పై అనుమానం పెంచుకున్నాడు. ఆదివారం ఉదయం ఈ విషయమే ఇద్దరి మధ్య గొడవ జరగడంతో క్షణికావేశంలో బ్యాట్ తో కృష్ణవేణి పై దాడి చేసి హత్య చేశాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సంఘ టన స్థలాన్ని డిఎస్పి ప్రభాకర్ సీఐ నరేష్ పరిశీలించారు.



# రేషన్ లబ్ధిదారులకు ఉచిత సంచుల పంపిణీ

**మాగనూర్ నవంబర్ 9 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రేషన్ షాపులో ఆదివారం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ లబ్ధిదారులకు ఉచిత బ్యాగుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఆనంద్ గౌడ్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దండు ఆనంద్, మాజీ సర్పంచ్ రాజు, నాయకులు కృష్ణయ్య చక్రపాణి రెడ్డి, పుంజనూర్ ఆంజనేయులు , పల్లె మారెప్ప అశోక్ గౌడ్ డీలర్ నారాయణ నాగేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న సేవలో జాజాపూర్ మహిళలు

**నారాయణపేట నవంబర్ 9 (జనం సాక్షి) :**



పవిత్ర శ్రీశైల మల్లికార్జున స్వామి సన్నిధిలో నారాయణ పేట మండల పరిధిలోని జాజాపూర్ దేవాంగ్ సమాజ సభ్యులు పలు సేవా కార్యక్రమా ల్లో పాల్గొని తమ భక్తిని చాటుతున్నారు. మల్లన్న సన్నిధిలో గత మూడు రోజుల నుండి మహిళలు వివిధ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములై తరిస్తున్నారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చే భక్తులకు వివిధ సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు స్వామివారి ఆలయంలో వివిధ సేవా కార్యక్ర మాలు చేపడుతూ పలువురి మన్ననలు పొందుతున్నారు. జాజాపూర్ దేవాంగ్ సమాజ మహిళా సభ్యులు గత కొన్నేళ్ల నుండి శ్రీశైల మల్లికార్జున స్వామి సేవలో పాల్గొంటున్నారు.

# ఘనంగా మాతా మాణికేశ్వరి సప్తమ వార్షికోత్సవ వేడుకలు

**నారాయణపేట నవంబర్ 9 (జనం సాక్షి):** జిల్లా కేంద్ర సమీపంలోని పగడి మారి రోడ్డులో గల శ్రీ శ్రీ శ్రీ సద్గురు రూపరహిత అహింసా యోగేశ్వరి వీరధర్మజ మాతా మాణికేశ్వరిసప్తమ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా ఉదయం 6 గంటలకు ధ్వజారోహణము, 7 గంటలకు గోమాత పూజ, 8 గంటలకు నాగ సింహాసన అభిషేకము,9 గంటలకు అమ్మవారి పాదుకల అభిషేక పూజలు, మహా గాయత్రి యజ్ఞము, 12 గంటలకు మంగళహారతి, మహిళలచే ఓంకారం త్రిశూలాకార కార్తీక దీపాలంకర ణోత్సవము, ఒంటిగంటకు తీర్థ ప్రసాద అన్నదాన కార్యక్రమాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అధ్యక్షులు కుంభం శివ కుమార్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శివారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట్ల మధుసూదన్ రెడ్డి, మాధవరెడ్డి లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, నారాయణపేట మాత మాణికేశ్వరి ఆశ్రమ కమిటీ సభ్యులు ఏవి మందార, ఏవి లత, బండి శివరాం రెడ్డి, బండి రాజేశ్వరి, మహిళలు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సొమ్ము ఒకరిది... సోకు ఒకరి ది

**బిఉచిత బియ్యం పంపిణీపై కాంగ్రెస్ ది గ్లోబల్ ప్రచారం**

**బస్తాలపై ప్రధాని మోదీ ఫోటో పెట్టాలి**

**బిబిజెపి మండల కార్యదర్శి అశోక్ గౌడ్**

**మాగనూర్ నవంబర్ 9 (జనంసాక్షి)** దేశవ్యాప్తంగా పేద ప్రజలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి వ్యక్తికి కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం ఉచితంగా ఇస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం తామే ఇస్తున్నది గ్లోబల్ ప్రచారం చేస్తున్నదని బిజెపి మాగనూర్ ఉమ్మడి మండల ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్ ఒక ప్రకటనలో విమర్శించారు. ఉచితంగా ఇస్తున్న బస్తాలపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలని డిమాండ్ చేశారు. ఉచిత బియ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్నదనీ ఆపార్టీ నాయకులు సన్న బియ్యం ఉచిత ప్రజా పంపిణీ అనే కార్యక్రమం ఒక బూటకం అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రెండు నాలుకల ధోరణి వైఖరి విడాలనీ అన్నారు. కరోనా కష్టకాలం నుంచి 11 సంవత్సరాలు పాటు ఈ దేశాన్ని పరిపాలిస్తున్న నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఒక మనిషికి ఐదు కేజీల బియ్యాన్ని ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. ఒక కేజీ మాత్రమే ఆ రాష్ట్ర ప్రభుత్వాలు భరిస్తున్నాయనీ అన్నారు. ఆదివారం మాగనూరు మండల కేంద్రంలో ఉచ్చిత బ్యాగుల పంపిణీ చేసిన బ్యాగులో ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో లేకుండా పంపిణీ చేయ డం దుర్మార్గమని అన్నారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం తానే ఉచితంగా బియ్యం ఇస్తున్నానని గ్లోబల్ ప్రచారం చేయడం సిగ్గుచేటు అన్నారు. బియ్యం పంపిణీ విషయంలో ఏమాత్రం ప్రమేయం లేకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ బ్యాగుల పైన ఇందీర గాంధీ ఫోటో పెట్టడం సరైన విధానం కాదన్నారు.ఈ దేశంలో పరిపాలన చేస్తున్నది నరేంద్ర మోడీ ప్రభుత్వం ఈ దేశానికి బడుగు



బలహీన వర్గాల ప్రజలకు కచ్చితంగా మూడు పూటలా అన్నం ఉండాల్సిందే అని ప్రధాన కాన్సెప్ట్ తోటి ఒక మనిషికి ఐదు కేజీల బియ్యం పంపిణీ చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదే అన్నారు. ఫోటో లు ఎవరివి ఉన్నాయి బియ్యం ఎవరు ఉచితంగా ఇస్తున్నారో ప్రజలకు తెలుసని కాంగ్రెస్ నాయకులు ఇకనైనా గ్లోబల్ ప్రచారం మానుకో కపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం... పొంచి ఉన్న ప్రమాదం





**జనం సాక్షి కథనానికి స్పందన...**

**బిఅడిగితే ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి అంటున్న అధికారులు**

**కరెంటు స్తంభాలు,తీగలను**

**సరిచేసిన విద్యుత్ అధికారులు**

**కృష్ణ, నవంబర్ 9 (జనం సాక్షి):** కృష్ణ మండలం మండలం గురుజాల్ గ్రామంలోని విరిగిపోయిన విద్యుత్ స్తంభం చెట్టుకు వేలాడుతున్న కరెంటు తీగలు.నెల రోజులైనా పట్టించుకోని విద్యుత్ అధికారులు దాంతో ప్రజలు బిక్కు, బిక్కుమంటూ ప్రమాదపు అంచుల్లో బతుకుతున్నారు. అధికారుల నిర్లక్ష్యంపై జనం సాక్షి ఈ నెల 7న విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం..పొంచి ఉన్న ప్రమాదం ..ఎవరికి చెప్పుకుంటారు చెప్పుకోండి అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి ఎట్టకేలకు, వర్షాలకు విద్యుత్ అధికారులు ఆగ మేఘాలపై స్పందించి కరెంటు స్తంభాలు వేలాడుతున్న విద్యుత్ తీగలను సరిచేసి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకున్నారు. వార్త కథనం రాసి, సమస్య పరిష్కరించిన, జనంసాక్షికి, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# వైభవంగా అవదూత స్వామి ఆరాధన ఉత్సవాలు

**నారాయణపేట నవంబర్ 9(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి వారి 134వ సంజీవని సమాధి ఆరాధన మహోత్సవాలను ఆదివారం కమిటీ



సభ్యులు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా సుప్రభాతం కాకడహారతి, రుద్రాభిషేకం, పాదపూజ, గోపాలకాల, మహాఅలంకరణ, సర్వదర్శనం, భజన సంకీర్తనలతో పల్లకిసేవా, నైవేద్యం, మహామంగళ హారతి, అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు మహిళలు సేవాదళ్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

# దివ్యజ్ఞాన గ్రంథం భగవద్గీత

**ఎస్పీ బాలు ఫ్యాన్స్ ఆధ్వర్యంలో ఉచిత పంపిణీ**



**నారాయణపేట నవంబర్ 9(జనం సాక్షి):** భగవద్గీత పఠనం వల్ల ఆత్మజ్ఞానం కలుగుతుందని మానవజన్మ పరి పూర్ణత సాధన కొరకు ప్రతి ఒక్కరూ భగవద్గీత పఠనం చేసి వాటిలోని శ్లోకాలను ఆచరించి నడుచుకోవాలని సృష్టికి మూలంతో పాటు భగవద్గీత దివ్యజ్ఞానమని ఎస్పి బాలు అభిమాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహి పాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా భగవద్గీత గ్రంథలను పంపిణి చేయడం గర్వ కారణం అని యోగి అచ్యుత ఆశ్రమ సాధకులు విద్య శ్రీ గోవర్ధన శారి పిలుపునిచ్చారు. అంతకుముందు సద్గురు అవధూత నరసింహస్వామి మఠం మాజీ అధ్యక్ష కార్యదర్శులు దేవదత్త ధగే తిప్పన్న కళ్యాణి లు భగవద్గీత గ్రంథాలకు పూజలు నిర్వహి ంచి ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్ర మంలో రాష్ట్ర భాష ఉపాధ్యాయ సంస్థ జిల్లా అధ్యక్షులు యశ్వంత్ లాండ్గే, ప్రముఖ వ్యాపారస్తులు నాగురావ్ కమలాపూర్ బిజెపి నాయకులు కిరణ్ బిఆర్ఎస్ నాయకులు అభిరామ్ అర్చకులు రామకృష్ణ పాల్గొన్నారు.

# నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు భారీ స్పందన

**మహబూబ్ నగర్ టౌన్ నవంబర్ 09(జనం సాక్షి):** ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి సహకారంతో, మహబూబ్ నగర్ ఫస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షకు మంచి స్పందన లభించింది. వివిధ పాఠశాలల నుంచి 600 మంది విద్యార్థులు ఈ మెరిట్ స్కాలర్ షిప్ స్క్రీనింగ్ పరీక్షలో పాల్గొన్నారు. స్థానిక మాడ్రన్ హైస్కూల్ పరీక్షా కేంద్రంలో 400 మంది విద్యార్థులు, హన్వాడ మండల కేంద్రం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రంలో 200 మంది విద్యార్థులు పరీక్ష వ్రాశారని మహబూబ్ నగర్ ఫస్ట్ కోఆర్డినేటర్ గుండా మనోహర్ ఈ వివరాలు వెల్లడించారు. ఈ పరీక్షలో మెరిట్ సాధించిన 100 మంది విద్యార్థులకు జడ్చర్ల మండలంలోని గొల్లపల్లి లలితాంబికా అమ్మవారి ఆలయం ప్రాంగణంలో పది రోజులపాటు ఈనెల 12 నుంచి 22వ తేదీ వరకు ప్రత్యేక శిక్షణ తరగతులు ఉచితంగా నిర్వహించను న్నట్లు తెలిపారు. ఈ శిక్షణను నిష్ణాతులైన అధ్యాపకులు ఆధ్వర్యంలో అందించనున్నట్లు చెప్పారు. ఫైనల్ పరీక్ష ఈ నెల 23 వ తేదీన జరగనుందని తెలిపారు. గమహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పరీక్షా కేంద్రాలను స్వయంగా సందర్శించి, పరీక్షా సరళిని పరిశీలిం చారు. అనంతరం వాలంటీర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎఎంఓ దుంకుడు శ్రీనివాస్, వందేమాతరం ఫౌం డేషన్ కో ఆర్డినేటర్ రవీందర్ రెడ్డి, హన్వాడ మండల ఎంఇఓ గోపాల్ నాయక్, తాటికొ ండ ప్రధానోపాధ్యాయులు బాలు యాదవ్, మాడ్రన్ స్కూల్ హెచ్ ఎం దత్తు రవి, హ న్వాడ మండల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సత్యసాయి మందిరంలో అఖండ భజన

- భజనలు, ఆధ్యాత్మిక అలవాటు తో మానసిక ఉల్లాసం
- సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వప్రసాద్





**నాగర్ కర్నూల్, నవంబర్ 9 (జనంసాక్షి):** భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు 23 నవంబర్ 2025 సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సత్యసాయి మందిరంలో శనివారం సాయంత్రం 6 గంటల నుండి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 24 గంటల పాటు నిర్విఘ్నంగా ప్రత్యేక అఖండ భజన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించినట్లు శ్రీ సత్యసాయి సేవా సమితి కన్వీనర్ హకీం విశ్వ ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మానవ జీవితంలో ప్రస్తుత కాలానికి ఆధ్యాత్మికను అలవాటు చేసుకుంటేనే మానసిక ప్రశాంతత, ఉల్లాసం, మానసిక ఉత్సాహంగా ఉండుటకు ఎంతగానో తోడ్పడుతుందని ఆయన అన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారు సూచించిన సేవా, ప్రేమ, హానియేతర తత్వాలను అలవర్చుకోవాలని ఆయన అన్నారు. ఆదివారం నాడు సాయి బాబా మందిరంలో బాల వికాస్ విద్యార్థులచే జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకర్షించాయి. నాగర్ కర్నూల్ పట్టణం లోని అన్ని జోన్ ల భజన మండలి బాధ్యులు, సభ్యులు, బాలవికాస్ గురువులు, సత్యసాయి యువత, సేవాదళ్, భజన, మహిళమండలి, అన్ని విభాగాల బాధ్యులు, సభ్యులు, భక్తులు, మహిళలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేడు గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు అక్షరాభ్యాసాలు, భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మందిరంలో సోమవారం నాడు ఉదయం జిల్లా లోని వివిధ ప్రాంతాల నుండి ఎంపిక చేసిన గర్భిణీలకు సామూహిక శ్రీమంతాలు మరియు చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసాలు మందిరంలో నిర్వహిస్తున్నట్లు సత్య సాయి సేవా సమితి కన్వీనర్ హకీమ్ విశ్వప్రసాద్ తెలిపారు.

## చారకొండ నూతన ఎస్ఐగా పి.వీరబాబు బాధ్యతలు




**చారకొండ, నవంబర్ 9(జనంసాక్షి)** స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతన ఎస్ఐగా పి.వీరబాబు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్నటువంటి శంషుద్దీన్‌ను ఎస్పీ కార్యాల యానికి అటాచ్ చేశారు. ఈ సందర్భంగా నూ తన ఎస్సై వీరబాబు మాట్లాడుతూ...శాంతిభద్రతల పరిరక్షణ తన ధ్యేయమని అన్నారు. ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాను అని పేర్కొన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయటం లో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమాలు జూదం, అక్రమ మద్యం,తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తానని అన్నారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలని,ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో కర్రోళ్ళ స్వప్న భాస్కర్





**రేవల్లి, నవంబర్ 09 (జనంసాక్షి) :** గోపాలపేట మండల కేంద్రంలోనీ ఎర్రగట్టు తాండకు చెందిన పాత్లవత్ సామ్య నాయక్ వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆశీర్వదించారు. అదేవిధంగా తాడిపర్తి గ్రామానికి చెందిన గుండ్రాతి వరప్రసాద్ గౌడ్ కుమారుడు శివకుమార్ గౌడ్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. అనంతరం పోలికేపహాడ్ గ్రామంలోని కరుణం శ్రీను కుమారుడి వివాహానికి విచ్చేసి నూతన వధూవరులను కర్రోళ్ళ స్వప్న భాస్కర్ ఆశీర్వదించారు.



## వారాంతపు సంత అక్కడ దొరకని పశువులు ఉండవు

అవసరాలైన సామాగ్రి సంత మధ్యాహ్న నుంచి రాత్రి 8 గంటల వరకు కొనుగోలు దారులతో కిటకిట లాడుతుంది. ఎండు మిర్చి ప్రత్యేకంగా లభిస్తుంది. పశువులు, గొర్రెలు, మేకల సంతతో మున్సిపాలిటీకి ఆదాయం సమకూ రుతుంది. దీంతో పాటు చిరు వ్యాపారులు జీవనోపాధి పొందుతున్నారు.

**వసతులు కల్పించాలి :** బ్రహ్మాండంగా కొనసాగుతున్న సంతలో కొన్ని వసతులు కల్పించాల్సి ఉంది. వ్యాపారులకు, కొనుగోలు చేయడానికి వచ్చిన వారికి మంచినీటి సౌకర్యం, సంతలో కొన్ని రేకుల షెడ్లు ఏర్పాటు చేసి వర్షాకాలంలో, ఎండాకాలంలో ఇబ్బందులు కలగకుండా చూడాల్సిన అవసరం ఎంతో ఉంది.







## ఓపెన్ స్కూల్ తరగతులకు హాజరు కావాలి

### రాష్ట్ర ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ యం. సోమిరెడ్డి

**నాగర్ కర్నూల్, నవంబర్ 9(జనంసాక్షి):** విద్య పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులు, ఉద్యోగులు, గృహిణులు ఓపెన్ స్కూల్ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విద్యావంతులు కావాలని ఓపెన్ స్కూల్‌లో అడ్మిషన్ పొందిన వారు విధిగా ప్రతి రెండో శనివారం, ఆదివారం తరగతులకు హాజరుకావాలని తెలంగాణ రాష్ట్ర ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ యం. సోమిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో కొనసాగుతున్న పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ల లో బోధన ప్రక్రియలను రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేసి, ఓపెన్ స్కూల్ బోధనా తరగతులను పరిశీలించారు. ఓపెన్ స్కూల్ సెంటర్ల లో విద్యార్థుల నమోదు, హాజరు వివరాలను పరిశీలించారు. రెండవ శనివారం, ఆదివారం నిర్వహించే తరగతులకు విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరయ్యేలా కృషి చేయాలని ఓపెన్ స్కూల్ సెంటర్ కోఆర్డినేటర్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం దూర విద్యా విధానంలో 10 మరియు ఇంటర్మీడియట్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తోందన్నారు. ఈ విద్యాపీఠం జారీ చేసే సర్టిఫికెట్లు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల గుర్తింపు పొందియుండి, ఉన్నత చదువులకు



మరియు ఉద్యోగాలు పొందుటకు అర్హత కలిగి ఉంటుందన్నారు. పదవ తరగతి మరియు ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఆయా సెంటర్లలో ప్రణాళికబద్ధంగా తరగతులు నిర్వహించాలని సూచించారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల్లో 18 సెంటర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను పదవ తరగతిలో 403 మంది విద్యార్థులు, ఇంటర్మీడియట్ లో 996 మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందినట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో నిర్వహిస్తున్న ఓపెన్ స్కూల్ తరగతులపై ఆయన సంతృప్తిని వ్యక్తం చేశారు. విద్యార్థులు తరగతులకు 100శాతం హాజరయ్యేలా కృషి చేయాలని కోఆర్డినేటర్ లను ఆదేశించారు. ఈ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారు అన్ని పోటీ పరీక్షలు వ్రాయడానికి అర్హులని తెలిపారు. విద్యార్థుల సౌలభ్యం కోసం ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ మాధ్యమాల్లో పరీక్షలు వ్రాసే అవకాశం ఉందన్నారు. చదువు మధ్యలో ఆపేసిన వారికి ఇదొక సువర్ణ అవకాశం అని ఈ అవకాశాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఆయా సెంటర్ల అధ్యాపకులు రవిప్రకాష్, తిరుపతయ్య, అహ్మద్, యాదగిరి, బాలరాజు తదితరులు ఉన్నారు.





## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ.. తాగునీరు వృధా

**వెల్దండ నవంబర్ 09 (జనంసాక్షి) :** వెల్దండ మండలం కొత్త గ్రామపంచాయతీ పరిధిలోని కోళ్ల ఫారం వద్ద గత నెల రోజులుగా మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ కావడంతో త్రాగునీరు వృధాగా పోతుంది. మిషన్ భగీరథ అధికారులకు గ్రామస్తులు సమాచారం అందజేసిన అధికారులు మాత్రం స్పందించడం లేదని, తాగునీరు కలుషితమవుతూ ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరారు.

## సీనియర్ అసిస్టెంట్‌కు సూపరిండెంట్‌గా పదోన్నతి



**వెల్దండ నవంబర్ 9 (జనంసాక్షి) :** నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న రేవతి రెడ్డికి అమ్రాబాద్ మండల సూపర్ ఇండెంట్‌గా పదోన్నతి లభించింది. ఈ మేరకు ఆయన నాగర్ కర్నూల్ జిల్లా అదన కలెక్టర్ దేవ సహాయం, ఉప ముఖ్య కార్యనిర్వాహణాధికారి గోపాల్ నుండి పదోన్నతి పత్రాలను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదోన్నతి అంటే మరింత బాధ్యతగా పనిచేయడమేనని, గ్రామాలలో అభివృద్ధికి కృషి చేస్తానని ప్రకటనలో తెలిపారు.

## ధ్యాన సంస్థ ఆధ్వర్యంలో కార్తిక వనభోజనాలు



**మల్దకల్ నవంబర్ 9 (జనంసాక్షి)**
మల్దకల్ మండల కేంద్రంలోనిఉప్పరి తిమ్మప్ప వరలక్ష్మి పొలంలో ఆదివారం కార్తీక వన భోజనాలు ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా ధ్యాన సంస్థ వారుపిరమిడ్ సిచువల్ సొసైటీ ఆఫ్ మూమెంట్ వారు కొండారెడ్డి,బాలస్వామి ఆర్యవైశ్య సంఘం నాయకులు వివిధ గ్రామాల నుండి వచ్చిన ధ్యాన ప్రేమికులు అందరూ వచ్చి కార్యక్రమం విజయవంతం చేశారని వారు తెలియజేశారు.

## ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం

**వెల్దండ నవంబర్ 9 (జనంసాక్షి):** వెల్దండ మండల పరిధిలోని లాలూ తండాకు చెందిన నేనావత్ చౌలి అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారి టబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతురాలి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం బీఆర్ఎస్ కార్యకర్తల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, కొప్పు కృష్ణయ్య, కేశమోని గణేష్ గౌడ్ ,ఆంబోతు వెంకటేష్, రాత్లావత్ దాముల నాయక్, బాలు, లాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# స్నేహితుడికి ఆర్థికసాయం అందించిన పూర్వ విద్యార్థులు



**రాజాపూర్,(దేవరకద్ర), నవంబర్ 9 (జనంసాక్షి)**
తమతో కలిసి చదువుకున్న బాల్య మిత్రుడు కష్టాల్లో ఉన్నాడని తెలిసి అండగా నిలిచారు పూర్వ విద్యార్థులు. కౌకుంట్ల మండలం, పేరూరు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1993-94 బ్యాచ్‌కి చెందిన పూర్వ విద్యార్థులు తమ తోటి వికలాంగ స్నేహితుడు కష్టాల్లో ఉన్నాడని గుర్తించి ఆర్థిక సహాయం అందించారు. పేరూరు గ్రామానికి చెందిన కే.రాజు గౌడ్ చిన్నప్పటినుండి వికలాం గుడు అయినప్పటికీ ఆత్మస్థైర్యంతో స్నేహితులతో చదువుకునే రోజుల్లో నుండి ఆటపాటల్లో అన్నిట్లో పోటీపడేవాడు. కాలక్రమేనా చదువు పూర్తయిన తర్వాత పూర్వ విద్యార్థులందరూ వివిధ ప్రాంతాల్లో ఉద్యోగాలు చేస్తూ జీవనం సాగిస్తూ దూరమయ్యారు. ఈ మధ్యకాలంలో జరుపుకున్న గెట్ టు గెదర్ కార్యక్రమం ద్వారా మళ్ళీ కలుస ుకొని ఒకరికొకరు సాధకబాధ కాలు చెప్పుకు ంటూ కష్టాల్లో ఉన్న తోట స్నేహితులకు సహాయం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగానే రాజు గౌడ్‌కు కొంత ఆర్థిక సాహాయం చేశారు. అంతేకా కుండా అదే గ్రామానికి చెందిన బాలస్వామి అనే మరో స్నేహితుడు అనారోగ్యంతో బాధపడుతు న్నాడని తెలిసి తన ఇంటికి వెళ్లి పరామర్శించి మేమున్నామని ఆ కుటుంబానికి భరోసా ఇచ్చారు. మిత్రులు ప్రతాప్ రెడ్డి, వెంకటేష్, మోహన్ రావు, కృష్ణ సాగర్, శంకర్, శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్, సతీష్ సాగర్, తదితరులు ఉన్నారు.

# జూబ్లిహిల్స్ ప్రచారంలో వనపర్తి బిఆర్ఎస్ నాయకులు







**వనపర్తి బ్యూరో నవంబర్ 9 (జనంసాక్షి)**
తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో చివరిరోజు ప్రచారాన్ని వనపర్తి బిఆరెస్ శ్రేణులు హోరెత్తించారు. రహ్మత్ నగర్ డివిజన్లో జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, పదేండ్ల సంక్షేమ పాలనకు పట్టం కట్టడానికి సిద్ధమైనా రని, సంక్షేమ పథకాలు బంద్ పెట్టిన కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని బిఆరెస్ వనపర్తి జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వనపర్తి జిల్లా బిఆరెస్ మీడియా కన్వీనర్ నంది మల్ల అశోక అన్నారు. వనపర్తి నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు గత 22రోజులుగా,జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో ప్రచారం నిర్వహించి, ఓటర్లను కలసి కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను,రెండేండ్ల విధ్వంస పాలనను వివరించి సునితమ్మను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా బకాయి పడ్డ 2500ఎగ్గొట్టి, వృద్దులకు వికలాంగులకు ఫించన్ల ద్వారా 4000ఎగ్గొట్టి, కళ్యాణ లక్ష్మి ద్వారా తులం బంగారం ఎగ్గొట్టి, రైతులకు రైతు భరోసా ఎగ్గొట్టి,కె.సి.ఆర్ కిట్టు ఎగ్గొట్టి,ఆటో కార్మికులకు 12000ఎగ్గొట్టి, విద్యార్థినులకు స్కూటీలు ఎగ్గొట్టి, నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు ఎగ్గొట్టి,విద్యార్థులకు విద్యా రోసా ఎగ్గొట్టి,రైతు బీమా,రైతు రుణ మాఫీ ఎగ్గొట్టి ఓట్లు అడుగుతున్న కాంగ్రెస్ పార్టీనీ తరిమి కొట్టాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వనపర్తి జిల్లా బిఆరెస్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ ఉచిత న్యాయ సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక్ రెడ్డి - రాజీమార్గమే రాజ మార్గం అంటూ కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ**




**వనపర్తి బ్యూరో నవంబర్ 9 జనంసాక్షి**
పేద, అణగారిన, వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రతి పౌరుడిలో న్యాయ అవగాహన పెంపొందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన ఉద్దేశమని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి టీ కార్తీక్ రెడ్డి తెలిపారు. న్యాయ సేవాధికార చట్టం 1987 అమలును స్మరించుకుంటూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎంఆర్ సునీత,లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ రజిని సూచన మేరకు నవంబర్ 9వ తేదీన వనపర్తి జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో జాతీయ న్యాయ సేవల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో రాజీమార్గమే రాజ మార్గం అంటూ కోర్టు ప్రాంగణం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ తీసి అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ పేద, అణగారిన,వెనుకబడిన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం అందించడం, ప్రతి పౌరుడిలో న్యాయ అవగాహన పెంపొందించడమే న్యాయ సేవాధికార సంస్థల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం, సేవలు అందించడమే న్యాయ సేవాధికార సంస్థ ధ్యేయమని, కాబట్టి ఈ న్యాయ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ప్రజలు తమ హక్కుల గురించి, చట్టపరమైన రక్షణా మార్గాల గురించి సేవలు న్యాయ సేవా అధికార సంస్థ ద్వారా పొందవచ్చని తెలియజేశారు. గురించి వివరణ ఇచ్చారు. అలాగే లోక అదాలత్, ఉచిత న్యాయ సలహా కేంద్రాలు, మధ్యవర్తిత్వ విధానాల ద్వారా తక్షణ పరిష్కారం సాధ్యమని వివరించారు. జిల్లా ప్రజలు న్యాయ సేవల ప్రయోజనాలను వినియోగించుకోవాలని, హక్కుల రక్షణ కోసం చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. చట్టం, న్యాయం దృష్టిలో ప్రతిఒక్కరూ సమానమేనన్నారు. ప్రతి ఒకరికి ఉచిత న్యాయ సేవలు, న్యాయ సలహాలు అందాలనే ఉద్దేశంతో జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి బృందం న్యాయ సేవలపై పాటలు, డప్పు ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, ఆర్డీఎస్ అధ్యక్షు రాలు చిన్నమ్మ థామస్, సఖి సెంటర్ ప్రతినిధి కవిత, సామాజిక కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్థ శతాబ్దానికి ఆప్తులను వెతుక్కుంటూ...!

◆ 50 ఏళ్ల తర్వాత గ్రామానికి తిరిగి వచ్చిన సంగన్న

◆ ఆ ప్రాంతపు మహిళతోనే వివాహం



**ఝరాసంగం,నవంబర్ 9 (జనం సాక్షి):** 15 సంవత్సరాల వయసులో ఉన్న ఊరు కన్నవారు బంధుమిత్రులను వదిలిపెట్టి ఎక్కడికో వెళ్లిన వ్యక్తి 50 సంవత్సరాల తర్వాత తిరిగి తన ఆప్తులను పుట్టిన ఊరును వెతుక్కుంటూ తన ఇంటి వద్దకే నేరుగా చేరుకున్న ఘటన ఆదివారం సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండల పరిధిలోని బొప్పనపల్లి గ్రామంలో జరిగింది. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కమ్మరి నాగప్ప, తల్లి మోహనమ్మ దంపతులకు నలుగురు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. వారిలో చిన్నవాడైన సంగన్న సుమారు 50 సంవత్సరాల క్రితం తన 15వ ఏట గ్రామాన్ని విడిచి వెళ్లిపోయాడు. అప్పటినుంచి నేటి వరకు గ్రామానికి గాని తన కుటుంబ సభ్యులకి గాని బంధుమిత్రులకు గాని ఎలాంటి సమాచారము ఇవ్వలేదు. వెళ్లిన నాటి నుండి మహారాష్ట్రలోని నాసిక్ జిల్లా మాలేగావు తాలూకాలో చంద్రమణి గ్రామంలో స్థిరపడ్డాడు. ఆ ప్రాంతపు మహిళను వివాహం చేసుకోగా వారికి నలుగురు సంతానం కలిగింది. అక్కడే సొంత ఇంటిని నిర్మించుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. ఈ క్రమంలో తన వారు తన పుట్టినిల్లు గుర్తుకు రావడంతో వెతుక్కుంటూ గ్రామానికి చేరుకున్నాడు. నేరుగా తన ఇంటి వద్దకే వచ్చి కుటుంబీకులతో పలకరించాడు. దీంతో కుటుంబ సభ్యులు ఒక్కింత ఆశ్చ ర్యానికి లోనై ఆయనను నిర్ధారించుకోవడానికి పలు ప్రశ్నలు అడిగారు. అక్కడికి చేరుకున్న గ్రామస్తులు పలు రకాలుగా ఆయనను ప్రశ్నించడంతో అతను గ్రామంలో ఉన్న గ్రామంలో ఉన్నప్పటి రోజుల్లోనే పెద్దల పేర్లను తోపాటు తోటి పేర్లు తన తల్లిదండ్రి కుటుంబ సభ్యుల పేర్లు అన్ని వివరించాడు. ప్రస్తుతం ఉన్న అన్నదమ్ముల ముఖ కవళికలు ఈయనతో పోలి ఉండడం తాను చెప్పిన కొన్ని విషయాలు వాస్తవం కావడం తన ఆధార్ కార్డులో సైతం అప్పుడు తల్లిదండ్రులు పెట్టిన పేరు ఉం డడం వాస్తవానికి దగ్గరగా ఉండడంతో కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అక్కున చేర్చుకున్నారు.

# కార్తీక మాసం శివ పూజకు ప్రత్యేకం

## భక్తిశ్రద్ధలతో సార్వజనిక పాదయాత్ర

## కార్తీకమాస వనభోజనాలకు బారి స్పందన

## హాజరైన మహా స్వాములు, భక్తులు





**సంగారెడ్డి, నవంబర్ 09 (జనం సాక్షి)** కార్తీక మాసం నెలరోజులపాటు శివ పూజకు ప్రత్యేకం జిల్లాలోని శైవ క్షేత్రాలు రోజు భక్తులతో కిటకిటలా డుతున్నాయి. శివునికి ప్రత్యేక పూజల తో పాటు వనభోజనాల కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా సదాశివపేట బసవేశ్వర ఆలయం నుండి లోక కళ్యాణం కోసం సార్వజనిక పాదయాత్ర నిర్వహిం చారు. బసవేశ్వర ఆలయం నుండి ప్రారంభమైన పాదయాత్ర సదాశివపేట మండలంలోని తంగడపల్లి శ్రీ కోటి బిల్వ లింగేశ్వర క్షేత్రం, జంగమయ్య గుట్ట వరకు కొనసాగింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన పాదయాత్ర సూరారం క్రాస్ రోడ్ మీదుగా జంగమయ్య గుట్ట వరకు భక్తిశ్రద్ధలతో కోలాటం, శ్రీ తుల్జా భవాని భజన మండలి ద్వారా మహిళలు బతుకమ్మ ఆడు కుంటూ పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ్య గురువులు శివయోగి శివచర్య మహారాజ్, అవధూత గిరి మహారాజ్ బర్ధిపూర్, డాక్టర్ బసవలింగ అవధూత మల్లన్న గుట్ట పాల్గొని భక్తులకు ఆశీర్వచనలు ఇచ్చారు. అనంతరం జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బిబి పాటిల్ మాట్లాడుతూ వీరాశైవ లింగాయత్ సమాజం ఐక్యంగా ముందుకు వెళ్లాలని, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వలన మనశ్శాంతి కలుగు తుందని తెలిపారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు మాట్లా డుతూ ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూ బంధువులం దరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతా సాయి, శివరాజ్ పాటిల్, బిజెపి నాయకులు కొవ్వూరి సంగమేశ్వర్, అడికె జగదీశ్వర్, మల్లికార్జున్ పాటిల్, నాయి కోటి రామప్ప, సులుగంటి సత్యవ్రత్, కొంక రాజేశ్వర్, పోలీస్ సంతోష్ పాటిల్, అనిమిశెట్టి జయప్రకాశ్, గండిగా రాజు, సిద్దన్న పాటిల్, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ అపర్ణ పాటిల్, బుగ్గన్న గారి మల్లికార్జున్, ప్రశాంత్ పాటిల్, నవీన్ రామోజీ, పట్లోళ్ల శివకుమార్, అరుణ కౌలాస్, పట్లోళ్ల అరుణ, గొర్రెగట్టు శారద పాల్గొన్నారు.






## నిర్లక్ష్యపు నీడలో విద్యుత్ అధికారులు

**- సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం**

**- విద్యుత్ అధికారుల తీరుపై కాలనీవాసుల ఆగ్రహం**

**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 09 :** చేర్యాల మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ ఆకునూరు గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద సీసీ రోడ్డు మధ్యలో విద్యుత్తు స్తంభం ఉండడంతో ప్రమాదం పొంచి ఉందని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులకు అనేక సార్లు మొరపెట్టుకున్నప్పటికీ ఎలాంటి స్పందన లేదని వాపోయారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా కాలనీ మీదుగా వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఆ స్తంభాలకు వాహనాలు తగిలి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం పొంచి ఉందని, ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని విద్యుత్ స్తంభాలు జరిపించి ప్రమాదాల నుండి ప్రజలను కాపాడాలని కాలనీ వాసులు కోరారు.

## నంగునూరు మండల జర్నలిస్టుల నూతన కమిటీ ఎన్నిక

**- అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన బుసిరెడ్డి నరోత్తం రెడ్డి**



**నంగునూరు, నవంబర్ 9 (జనం సాక్షి)** నంగునూర్ మండల జర్నలిస్టుల కమిటీని ఆదివారం మండల కేంద్రమైన నంగునూర్ లో సంఘం సభ్యులు ఏకమై ఎన్నికల అధికారిగా న్యాలకొండ శ్రీధర్ రెడ్డిని ఏర్పాటు చేసుకుని ఆయన అద్వర్యంలో మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోనున్నారు. గౌరవ అధ్యక్షునిగా నాగిళ్ల మహేందర్ గౌడ్‌తో పాటు అధ్యక్షుడుగా బూసిరెడ్డి నరోత్తం రెడ్డి, ఉపాధ్యక్షులుగా సొప్పరి రాములు, పంగ రవి, ప్రధాన కార్యదర్శిగా పబ్బతి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శిగా చేర్యాల తులసీదాస్, కోశాధికారిగా పంగలింగం, సహాయ కార్యదర్శిగా జంగిటి సత్యం, చిలివేరి కృష్ణ, రంగు రాజు గౌడ్, పోలసాని సుధాకర్, వనపర్తి శివ కుమార్,చల్లారం రాజశేఖర్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల నిర్వహణ అధికారి బాధ్యతలు నిర్వహించిన న్యాలకొండ శ్రీధర్ రెడ్డి తెలిపారు.

## ఆలయ ఆవరణ సమీపాన పొంచున్న విద్యుత్ ప్రమాదం



**న్యాల్ కల్, నవంబర్ 09, (జనం సాక్షి) :** మండలంలోని చాల్కి గ్రామానికి చెందిన పలువురు భక్తులు శ్రీ దుర్గామాత దేవాలయం ఆవరణ సమీపాన గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ తో స్థానిక భక్తులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆలయానికి అడుగు దూరంలో విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేశారు. ఆలయం చుట్టు భక్తులు ప్రదిక్షణలు చేయాలన్న, పారిశుధ్యం మెరుగుపరచాలన్న,రంగులు వేయాలన్న భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ ఏడాది వర్షాకాలం సీజన్ లో కురిసిన ఆతిభారీ వర్షాలతో.. దుర్గామాతను దర్శించుకునేందుకు భక్తులు ఇబ్బందులకు గురయ్యారు. పలుమార్లు మూగ జీవాలు సైతం విద్యుత్ ప్రమాదానికి గురి కావలసిన పరిస్థితి నెలకొందని పాడి రైతులు వాపోయారు. విద్యుత్ అధికారులు దృష్టి సవరించి.. విద్యుత్ ప్రమాదం జరక్కుండా చర్యలు తీసుకోవాలని భక్తులు, రైతులు, పాడి రైతులు కోరుతున్నారు.

### స్థలాన్ని ఏర్పాటు చేస్తే వెంటనే మార్చి వేస్తాం

**- మండల విద్యుత్ అధికారి అర్జున్**

భక్తులకు విద్యుత్ ప్రమాద సమస్యను మండల విద్యుత్ అధికారికి “జనం సాక్షి” వివరణ కోరగా అందుకు స్పందిస్తూ.. ఆలయానికి సమీపాన గల విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను త్వరలోనే సురక్షిత ప్రదేశానికి తరలిస్తాం. గ్రామస్తుల నుండి ఎలాంటి అభ్యంతరాలు లేని స్థలాన్ని ఏర్పాటు చేస్తే అతి త్వరలోనే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ను మార్చివేసి భక్తులు, మూగజీవాలకు విద్యుత్ ప్రమాదాలు జరక్కుండా చర్యలు చేపడతాం. అందుకు గ్రామస్తుల సహకారం ఎంతో అవసరం.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సీఎంకి ఓటమి భయం

## బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్

**వనపర్తి బ్యూరో నవంబర్ 9 జనంసాక్షి**



తెలంగాణ రాష్ట్రంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న జూబ్లీహిల్స్ బైపోలు ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మతిస్థిమితం లేని మాటలు మాట్లాడుతున్నాడని, బిజెపి పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు మున్నూరు రవీందర్ ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికలు అధికార కాంగ్రెస్ పార్టీకి రెఫరండం సవాల్ గా మారుతున్నాయని పేర్కొన్నారు. అందుకే ముఖ్యమంత్రితో పాటు రాష్ట్రంలోని ఎమ్మెల్యేలు మంత్రులు చివరకు తెలంగాణలోని గ్రామాల్లో పనిచేస్తున్న చిన్న కార్యకర్త కూడా వెనక ఒక్క ఓటు లేకపోయినా జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొంటన్నారని ,ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం గల పార్టీగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా మూడు పర్యాయాలు దేశంలో చక్రం తిప్పి ఈ రాష్ట్రంలో ఎక్కడ కూడా బిజెపి పార్టీ అవినీతి ఆరోపణలు డబ్బులతో ఓట్లు దండుకోలేదని, సూచించారు. ఈ రాష్ట్రాన్ని దోచుకో దాచుకో అన్న చందంగా గతంలో 10 సంవత్సరాలు పరిపాలించిన టిఆర్ఎస్ పార్టీ ప్రస్తుతం ఈ రాష్ట్రంలో రెండు సంవత్సరాల లోపల కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరు బయటపడిందని ప్రజా వ్యతిరేకత పెట్రేగి పోయిందని అన్నారు. అధికారంలో ఉన్నంత మాత్రాన విర్ర వీగితే జరగబోయే పరిణామాలు జరగబోయే ఎన్నికల లో గత ప్రభుత్వానికి పట్టిన గతి పట్టక తప్పదని హెచ్చరించారు.

## ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు కేంద్రం ప్రారంభం



**జడ్చర్ల, నవంబర్ 9 (జనంసాక్షి):**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని బాదేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలో నూ తనంగా ఏర్పాటు చేసిన తన్వి ఎంటర్ ప్రైజెస్ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు కేంద్రాన్ని ఆది వారం జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ప్రారంభించారు. పట్టణంలో ట్రాన్స్ ఫార్మర్ మరమ్మతు కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో అనిరుద్ రెడ్డి ఈ సందర్భంగా తన్వి ఎంటర్ ప్రైజెస్ యజమాని బయ్యా వెంకట స్వామిని అభినందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ట్రాన్స్ ఫార్మర్ మరమ్మత్తు కోసం వచ్చిన రైతులకు న్యాయమైన ధరలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో మున్సి పల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత, కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి మాకు కావాలంటూ ఓ మహిళ ఆవేదన

**వెల్దండ నవంబర్ 09 (జనంసాక్షి) :**

వెల్దండ మండలానికి చెందిన కుప్పగండ్ల గ్రామంలోని సర్వే నంబర్ 237, 238 లో 10.6 పది ఎకరాల ఆరు గంటల పొలాన్ని కొని 2006 లో నా భర్త మంచుకొండ వీరేశం రిజిస్ట్రేషన్ చేసుకున్నాడని తెలిపారు. అయితే 2020 సంవత్సరంలో తన భర్త వీరేశం గుండెపోటుతో మరణించారు అన్నారు. దీంతో ఆ పట్టా పొలాన్ని తనకు మార్పిడి చేయాలని అప్పటి వెల్దండ తహసీల్దార్ ను పలుమార్లు కోరగా, లంచం డిమాండ్ చేయడంతో తాను ఇవ్వలేదని ఆరోపించారు. దీంతో కొంతమంది తన భర్త పేరుపై ఉన్న పొలాన్ని ఇతరుల పేరుపై మార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె అన్నారు. మా భూమి సమస్య విషయాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు తెలిపి వారి మద్దతును కూడా కోరానని చెప్పారు.



# ఘనంగా సమాచార హక్కు సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలు

**గట్టు, నవంబర్ 9 (జనం సాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆధ్వర్యంలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమాన్ని జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్ ఆదేశాల మేరకు సమాచార హక్కు చట్టం ప్రథమ వార్షికోత్సవాన్ని నిర్వహించారు. తదనంతరం కేక్ కటింగ్ జిల్లా అధ్యక్షుడు మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో జిల్లా,వివిధ మండలాల అధ్యక్షులు కార్యదర్శులు పాల్గొని విజయవంతం చేశారు.అదేవిధంగా సమాచార హక్కు చట్టం సంబంధించి నూతన నియామకాలు జరిపారు. కార్యక్రమంలో కేటిదొడ్డి మండల వైస్ ప్రెసిడెంట్ ఎల్. రాజు, గట్టు మండలం ప్రధాన కార్యదర్శిగా నరసింహుల గౌడ్ మల్దకల్ మండలం ప్రధా న కార్యదర్శిగా వెంకటేశ్వర్లు గారికి జిల్లా, మండల కమిటీల సమక్షంలో నియామక పత్రా లను అందజేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రతాప్, జిల్లా అధికార ప్రతినిధి వీరన్న గౌడ్, సిద్దు,



వెంకటేశ్వర్లు, డి కృష్ణ, ఎల్ రాజు, వీ ఆంజనేయులు, బషీర్, రవీందర్ బాబు, నర్సింలు గౌడ్, తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## కార్తీక పౌర్ణమికి వెళ్లి ...

**పాపన్నపేట, నవంబర్ 9 (జనంసాక్షి) :**



మంజీరా నదిలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మెదక్ జిల్లా ఏడు పాయల ఆలయ సమీపంలోని చెక్ డ్యాంలో వెలుగు చూసింది. పాపన్నపేట ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. నార్సింగి గ్రామానికి చెందిన వడ్ల మహేష్ (33) గ్రామానికి చెందిన నర్సింలు అనే స్నేహితుడితో కలిసి బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఏడుపాయల ఆలయానికి వెళ్లారు. అక్కడి నుంచి మహేష్ హైదరాబాద్‌లో బంధువుల ఇంటికి వెళ్తానని చెప్పడంతో నర్సింలు ఒక్కడే తిరిగి గ్రామానికి వెళ్లాడు. కుటుంబ సభ్యులు మరుసటి రోజు బంధువులకు వాకబు చేయగా మహేష్ తమ వద్దకు రాలేదని చెప్పారు. గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఆచూకీ కోసం గాలించారు. ఈక్రమంలో శనివారం రాత్రి ఏడుపాయల చెక్ డ్యాం సమీపంలో నీటిలో తెలియాడుతున్న యువకుడి మృతదేహం స్థానికులకు కనిపించింది. దీంతో పోలీసులకు సమాచారం అందించగా ఘటనా స్థలాన్ని వారు పరిశీలించారు. మృతుడి తల్లి వజ్రమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

# నేడు టిజిఐఐసి పారిశ్రామిక పార్క్ కొరకు భూ సేకరణ

**- మండల తాహసిల్దార్ బి.అశోక్**

**కొండాపూర్ నవంబర్ 9 (జనం సాక్షి)**



మండల పరిధిలోని ముని దేవునిపల్లి గ్రామ శివారులోని ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 92లో టిజిఐఐసి పారిశ్రామిక పార్కు ఏర్పాటు కోసం సోమవారం ఉదయం 9 గంటలకు రెవెన్యూ డివిజనల్ అధికారి టీజీఐఐసీ అధికారుల సమక్షంలో భూసేకరణ గ్రామసభ ఉంటుందని తహసిల్దార్ అశోక్ తెలిపారు. సర్వేనెంబర్ 92 లోని భూమి మోకాపైనే ముని దేవుని పల్లి గ్రామం నుండి మైతాబూఖాన్ గూడ వెళ్లే రహదారి పక్కన ఈ కార్యక్రమం జరుగుతుందన్నారు. గ్రామసభలో సర్వే నంబర్ 92 లోని లావుని పట్ట దారులు, గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు ఇతరులు సకాలంలో పాల్గొనవలసిందిగా కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి - ఇద్దరికి గాయాలు



**చేర్యాల (జనంసాక్షి) నవంబర్ 09 :** రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలైన సంఘటన ఆదివారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. చేర్యాల నుండి సిద్దిపేట వైపు వెళ్తుండగా మర్రి ముచ్చాల లో దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. సిద్దిపేటకు చెందిన రమేష్ ఫోటోగ్రాఫర్ గా పనిచేస్తున్నాడు. అతని భార్య సునీత, కుమార్తె కీర్తనతో కలిసి స్కూటీ తో సిద్దిపేటకు వెళ్తుండగా లారీ– బైక్ ఢీకొనడంతో సునీత మృతి చెందగా, ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రమాదంలో ఆయన భార్య మృతి చెందిందని తెలిపారు. గాయపడిన వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి కారణం లారీ వేగం అని స్థానికులు చెబుతున్నారు. పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కారును ఢీకొన్న కంటనైర్

**- ఏడుగురికి తృటిలో ప్రాణాపాయం తప్పిన పెను ప్రమాదం**

**- కారు, మరో కంటనైర్‌ను ఢీకొట్టి పరారైన డ్రైవర్**





**న్యాల్ కల్, నవంబర్ 09 (జనం సాక్షి)**

కారును, మరో ఓ కంటనైర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో.. ఏడుగురికి తృటిలో ప్రాణాపాయం తప్పిన సంఘటన సంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ - బీదర్ రోడ్డు, న్యాల్ కల్ మండలం, రేజింతల్ శ్రీ సిద్ధి వినాయక క్షేత్రం ప్రధాన ముఖద్వారం వద్ద చోటు చేసుకుంది. ఆదివారం సాయంత్రం 6.50 గంటల సమయంలో ప్రమాదం చోటు చేసుకుంది. కారులో ఉన్న ఏడుగురికి చిన్నపాటి స్వల్ప గాయాలు సైతం అవ్వకపోవడంతో కుటుంబీకులు, బాధి తులు ఊపిరి పీల్చుకున్నారు. కారును, కంటనైర్ ను ఢీ కొట్టి పరారైన డ్రైవర్, వాహన ఆచూకీ కోసం స్థానిక పోలీసులు గాలింపు చేపట్టారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బిఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్న ప్రజలు

**ఆరు గ్యారంటీల అమల్లో చేతులెత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**

**రేవంత్ ప్రభుత్వం పై నమ్మకం కోల్పోయిన ప్రజలు**

**బిఆర్ఎస్ నాయకులు షేక్ జహంగీర్**

**వనపర్తి బ్యూరో నవంబర్ 9 (జనంసాక్షి)**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతమ్మ భారీ మెజార్టీతో గెలవడం ఖాయమని, బిఆర్ఎస్ వనపర్తి జిల్లా నాయకులు షేక్ జహంగీర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాగంటి సునీతమ్మ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి పతనం మొదలు కాబోతుందని జోష్యం చెప్పారు. జరగబోవు ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమన్నారు.